తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
18 జనవరి 2026
పేజీలు : 8
Follow :



## కోదాడ మున్సిపల్ చైర్మన్ పదవి మళ్లీ మహిళకే

**కోదాడ, జనవరి 17 (జనంసాక్షి)**
కోదాడ మున్సిపల్ చైర్మన్ పదవి మళ్లీ మహిళకే దక్కింది. రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా ఈసారి కూడా మహిళకే కేటాయించడం విశేషం.2014లో బీసీ మహిళకు, 2019లో జనరల్ మహిళకు 2026 లో కూడా జనరల్ మహిళకు కేటాయించారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం
రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేస్తారు
చైర్మన్ పదవి మహిళకు దక్కడంతో వివిధ రాజకీయ పార్టీలలోని మహిళా నేతలు పదవి కోసం పోటీ పడుతున్నారు. పార్టీ పెద్దలను
ప్రసన్నం చేసుకోవడంలో నిమగ్నమైనారు.



## ఇళ్ల స్థలాలపై ప్రొహిబిషన్ తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (జనంసాక్షి):**
పట్టణంలోని బీసీ కాలనీ, మహమ్మాయి కాలనీ పరిధిలో సర్వే నెం.417లో ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై ప్రొహిబిషన్ లిస్టు విధించడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో గృహాలు నిర్మించుకున్నప్పటికీ, ఆ స్థలాలను ప్రొహిబిషన్ జాబితాలో చేర్చడంతో యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ఆ స్థలాలను ప్రభుత్వం ప్రొహిబిషన్ లిస్టు నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, నాయకులు భాత్క శంకర్, టౌన్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేశం, భోగ నరసింహ, కడవేరు హనుమంతు, గోర్కంటి రాజు, గోర్కంటి మహేష్, పొన్నమని నరేష్, ఇబ్రహీంపట్నం శివ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా (ఐ.హెచ్.ఆర్.సి.ఐ) భువనగిరి జిల్లా నూతన శాఖ కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకూటపు చంద్రశేఖర్

## వింత చేప



**అన్నపురెడ్డిపల్లి జనవరి 17 (జనంసాక్షి)**
పాములు పోలిన చేపలు వున్నాయి రంపం వలె పన్నులు పోలిన చేపలు కూడా వుంటాయి అని ఎవరో చెపుతుంటే వినడమే కానీ నేడు ఆ వింత చేపలు కూడా సీతరామ ప్రాజెక్టు కాలువ పుణ్యమా అని చాల మంది మండల ప్రజలు అలాంటి వింత చేపలను చూస్తున్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామం వరి పొలాల్లో మధ్యలో గల సీతారామ ప్రాజెక్ట్ కాలువలో చేపల వేటాడుతున్న జాలరకి పొడవాటి ముక్కు కలిగి రంపం పన్నులు కలిగిన ఓ వింత చేప వలలో పడటంతో ఆశ్చర్యానికి గురి అయినాడు. చిన్ననాటి నుండి చేపల వృత్తి ఎంచుకొని జీవనం సాగిస్తున్న కుశిని వెంకన్న కి ఈ చేప దొరికింది. ఇలాంటి చేపను ఇంతవరకు చూడలేదు అని ఇలాంటి చేపలు కృష్ణ నది పరివాహక ప్రాంతంలో వుంటాయి అని వీటిని ఘూర చేపలు అంటారు అని తెలియజేసాడు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండాలి

### ఎస్పి నరసింహ ఐపిఎస్



**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని, తమ్మారం గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన దాడి ఘటనకు సంబంధించి గ్రామస్తులతో, బాధితుల కుటుంబ సభ్యులతో ఎస్పీ నరసింహ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలని చట్టంపై నమ్మకం కలిగి ఉండాలని అన్నారు,ప్రతీకార దాడులు చేసుకోవద్దు,దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేశామని శిక్షలు పడేలా పటిష్టంగా పనిచేస్తామని తెలిపారు,చట్టంపై నమ్మకం ఉంచి సహనంతో ఉండాలని ప్రతీకారంతో పరస్పరం దాడులు చేసుకోవద్దని సూచించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని వారికి త్వరలో శిక్షలు పడేలా కఠినంగా దర్యాప్తు చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి,మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణారెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారా వు,ఎస్ఐ లు సందీప్ రెడ్డి,పరమేష్,నవీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు..

### మున్సిపల్ చైర్మన్ స్థానం 'జనరల్'

**చండూరు జనవరి 17 (జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చండూరు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు అధికారికంగా ప్రకటించారు. మొత్తం 10 వార్డులకు గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా మరియు జనరల్ కేటగిరీల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేశారు.అలాగే, చండూరు మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని 'జనరల్' కేటగిరీకి కేటాయించారు. ఈ రిజర్వేషన్లలో మహిళలకు గణనీయమైన ప్రాధాన్యత దక్కినట్లు కనిపిస్తోంది. మొత్తం 10 వార్డుల్లో 5 వార్డులు (1, 3, 4, 7, 9) మహిళలకు కేటాయించబడ్డాయి. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా వార్డుల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

**చండూరు మున్సిపాలిటీ రిజర్వేషన్లు**

| వార్డు సంఖ్య | రిజర్వేషన్ కేటగిరీ |
|---|---|
| వార్డు-1 | జనరల్ (మహిళ) |
| వార్డు-2 | ఎస్.సి (జనరల్) |
| వార్డు-3 | జనరల్ (మహిళ) |
| వార్డు-4 | జనరల్ (మహిళ) |
| వార్డు-5 | ఎస్.టి (జనరల్) |
| వార్డు-6 | బి.సి (జనరల్) |
| వార్డు-7 | జనరల్ (మహిళ) |
| వార్డు-8 | జనరల్ (జనరల్) |
| వార్డు-9 | బి.సి (మహిళ) |
| వార్డు-10 | బి.సి (జనరల్) |

## రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బైక్ ర్యాలీ

**కోదాడ, జనవరి 17( జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం కోదాడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జిలానీ షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. ర్యాలీ కొదాడ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించింది. ర్యాలీలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులు "డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు", "హెల్మెట్‌తోనే భద్రత" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు. రవాణా శాఖ సిబ్బంది, స్థానిక యువత పెద్ద సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో భాగమయ్యారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.



# సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలి: సరెడ్డి పుల్లారెడ్డి

- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి...
- సిపిఐ వందేళ్ళ ప్రయాణం పేద ప్రజల కోసమే: సిపిఐ నేతలు
- సిపిఐ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి..




**మణుగూరు,జనవరి 17 (జనంసాక్షి):** సీపీఐ (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) వందేళ్ల ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ..... సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఈనెల 18 న ఖమ్మం నగరంలో ముగింపు వేడుకలు పెద్ద ఎత్తున జరగనున్నాయని, ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ,దేశం నుంచి పెద్ద ఎత్తున సుమారు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో 5000 మందితో రెడ్ షర్ట్ వాలంటరీ ఖమ్మం నగరంలో కవాతు చేయనున్నారని, కావున పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. మణుగూరు మండలం, పరిసర ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు ,యువకులు, నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, కార్మికులు, కర్షకులు మహిళలు ,అన్ని వర్గాల ప్రజలు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**చరిత్రలో చిరస్థాయిగా:**
దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం సీపీఐ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. 1925లో పురుడు పోసుకున్న సీపీఐ పార్టీ వందేళ్ల ప్రయాణంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడుతూ వచ్చిందని అన్నారు. కార్మిక చట్టాలు, రైతు ఉద్యమాలు, భూసంస్కరణలు, ప్రజా హక్కుల సాధనలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఎర్ర జెండా పట్టి వెనకడుగు వేయకుండా చావుకు ఎదురెల్లి అణగారిని పేదోడి హక్కులకు రక్షణ కల్పించిన ఎందరో మహనీయులు ప్రాణాన్ని పణంగా పెట్టి అండగా నిలిచిన వారికోసం ముందుకు సాగాలన్నారు.

**ప్రజల్లో చైతన్యం:**
నిరుపేదలు వెనుకబడిన వర్గాల ప్రజలకు అండగా నిలబడి వారి హక్కులను వారికి కల్పించి పెట్టుబడిదారుల నుంచి రక్షణ కల్పించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించిన ఘనత సిపిఐదే అన్నారు.వందేళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు, ర్యాలీలు, సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పార్టీ చరిత్రను యువతకు చేరువ చేయటం, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుతూ, ప్రజలతో మరింత దగ్గరగా పనిచేసే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సీపీఐ వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం తీసుకువచ్చేలా ఉండాలని నేతలు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ ,మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్ ,మంగి వీరయ్య , ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం ,గద్దం వెంకటేశ్వర్లు కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్ మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్,,చింతల దశరథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎం రామ నర్సయ్య, నాగరాజు పుల్లారావు, మేకల ఈశ్వర్, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు కే సుజాత, బోలగాని సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## తలసేమియా పిల్లలకోసం రక్త దాన శిబిరం

**కల్లూరు జనవరి 17 (జనంసాక్షి)**
మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామం లో శనివారం పంచాయతీ కార్యాలయంలో తలసేమియా పిల్లలకు ఖమ్మం సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ వారి, ఆధ్వర్యంలో, ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ గూగులోతు ఉమా రాణి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా పిచ్చి రెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ భూక్య రవీంద్ర కుమార్, పలువురు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు . శిబిరంలో యువకులు ముందుకు వచ్చి తమ రక్తాన్ని దానం చేశారు. రక్తం దానం చేసిన యువకులకు స్వచ్ఛంద సేవ నిర్వాహకులు గ్రామ సర్పంచ్ అభినందనలు తెలిపారు. తల సేమియా వ్యాధితో బాధపడుతూ రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలోసేకరించిన రక్తాన్ని వారికి అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంచాల జమలయ్య, గూగులోతు నాగరాజు, బొల్లెపోగు పెద్ద రామకృష్ణ, తెల్లూరి మధు, ఎక్కిరాల వినయ్, చిరపంగి గోపి , ఎక్కిరాల శివకుమార్ ,నాగిరెడ్డి కప్పలబంధం, మంచాల గోపి, మంచాల వీరయ్య, మోదుగు యోహను, పి.రవిచంద్ర , షేక్ సుభాని తదితరులు పాల్గొని రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

## జనవరి 19న జరిగే కార్మిక,కర్షక ఐక్య ప్రదర్శన జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్

**టేకులపల్లి,జనవరి 17(జనంసాక్షి):** జనవరి 19వ తేదీన కొత్తగూడెం పాతడిపో నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగే కార్మిక, కర్షక ఐక్య ప్రదర్శనను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను విడనాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జనవరి 19వ తేదీన దేశ వ్యాప్తంగా కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ప్రదర్శనలు,సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో పేదరికం పెరుగుతుందని అదే సమయంలో కార్పోరేట్ల సంపద విపరీతంగా పెరిగిపోయిందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని అనేక ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టాలను తీసుకు వచ్చి రైతులపై పెను భారాలు మోపుతుందన్నారు, కార్పోరేట్ల ప్రయోజనాలు కాపాడటం కోసం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పేదలందరికీ ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింద న్నారు. కొత్తగా విబిజి రామ్ జి బిల్లును ప్రతిపక్షాల గొంతు నొక్కి ఏకపక్షంగా ఆమోదించుకుని కొత్త చట్టం తెచ్చారన్నారు. ఈ విధానా లను వ్యతిరేకిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కార్మికులను, రైతులను, వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి ఆందో ళన, పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,బి.చిరంజీవి, జిల్లా ఉపాధ్య క్షులు,నిమ్మల వెంకన్న,బత్తుల వెంకటేశ్వర్లు యాసా నరేష్ పాల్గొన్నారు.






## సీఎం కప్ పోటీల్లో ఆడండి : నరేష్

**అన్నపురెడ్డిపల్లి జనవరి 17 (జనంసాక్షి)**
రాష్ట్రంలో సిఎం కప్ క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగేందుకు అధికారులు ఎంతో కృషి చేస్తున్నారు అని అన్నపురెడ్డిపల్లి మండల యువజన అధ్యక్షుడు పెద్దిరెడ్డిగూడెం పంచాయితీ ఉప సర్పంచ్ వేముల నరేష్ బాబు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేముల రమణ గ్రామ సర్పంచ్ సున్నం నాగభూషణం మండల విద్యా శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ సమక్షంలో క్రీడా పోటీలు గురుంచి గ్రామ యువతకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా నరేష్ మాట్లాడుతూ మండలంలో యువత కబడ్డీ,ఖో తదితర ఆటల్లో పాల్గొనేం దుకు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆటలు ఆడాలని అన్నారు. ఆటలు శారీరిక, మానసికం గా ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల ఇంచార్జీ కృష్ణారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్యాపకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన పల్లి వెంకటేశ్వరరావు మైనారిటీ నాయకులు హమీద్ డాక్టర్ రహీం వేముల కోటేశ్వరరావు వేముల రాధాకృష్ణ జూలపల్లి గోపాల్ రావు సెక్రెటరీ నరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ తొలి చైర్మన్ ఎస్టీ కి కేటాయింపు

### 20 వార్డులకు రిజర్వేషన్ పూర్తి

**కల్లూరు జనవరి 17 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడి తొలి చైర్మన్ పదవి ఎస్టీకి కేటాయించడంతో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయింది. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు కూడా ఆయా సామాజిక వర్గాల వారికి రిజర్వేషన్ కేటాయించారు.కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్లు 18,866 మంది ఉన్నారు .

మహిళలు 9,785 మంది ,పురుషులు 9,081 మంది ఉన్నారు. చైర్మన్ పదవి ఎస్టి జనరల్ కి కేటాయించగా 20వార్డులు వారీగా రిజర్వేషన్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి

1వ వార్డు జనరల్ మహిళ
2వ వార్డు ఎస్సీ జనరల్
3వ వార్డు ఎస్సీ జనరల్
4వ వార్డు ఎస్టీ జనరల్
5వ వార్డు జనరల్ మహిళ
6వ వార్డు ఎస్టి మహిళ
7వ వార్డు ఎస్టీ జనరల్




8వ వార్డు ఓసి జనరల్
9వ వార్డు జనరల్ మహిళ
10వ వార్డు ఓసి జనరల్
11వ వార్డు బీసీ మహిళ
12వ వార్డు బీసీ జనరల్
13వ వార్డు ఓసి మహిళ
14వ వార్డు ఓసి మహిళ
15వ వార్డు జనరల్
16వ వార్డు ఎస్సీ జనరల్
17వ వార్డు ఎస్సీ మహిళా
18వ వార్డు ఓసి జనరల్
19వ వార్డు ఎస్సీ మహిళ
20 వార్డు ఓసి జనరల్

## శివాలయంలో మాస కల్యాణోత్సవం

**మేళ్లచెరువు (జనంసాక్షి):** పుష్యమాసం శనివారం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవ స్థానములో స్వామివారికి ఉదయం మహన్యాస రుద్రాభిషేకములు నిర్వహించిన అనంతరం స్వామివారికి మాస కళ్యాణమును అర్చకులు విష్ణు వర్ధన్ శర్మ, శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, భాను ప్రకాష్ శర్మ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేసి ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగెళ్ళ శంబిరెడ్డి వారి ధర్మపత్ని సంధ్య సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి, , ఐరా రియాలిటీ పోషం వీరారెడ్డి దంపతులు,ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యం

## కమ్యూనిజం అజరామరం

### పోరాట పంథా మార్పు అనివార్యం

- యువత ఓ చట్రంలో బిగుసుకు పోవటం సరైంది కాదు
- కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే..!
- ప్రజల్లో చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి
- శతాబ్ది ఉత్సవాలు ఓ చారిత్రక ఘట్టం
- సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య
- సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరపటం చరిత్రాత్మక ఘట్టం
- టీడబ్ల్యూజేఎఫ్ 'మీట్ ద ప్రెస్ణలో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు








**ఖమ్మం బ్యూరో (జనంసాక్షి) :** కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిజం అజరామరమని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం వేదికగా జరుపుకోవడం చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. యువత ఓ చట్రంలో బిగుసుకు పోవడం సరైంది కాదని తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశంపై పోరాడుతానని కూనంనేని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన 'మీట్ ద ప్రెస్ణ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సాంబశివరావు సమాధానమిచ్చారు.

**జర్నలిస్టులు పంజరంలో చిలుకలు**

జర్నలిస్టులు పంజరంలో చిలికల లాంటి వారని కూనంనేని అభివర్ణించారు. వార్తలు రాసే విషయంలో జర్నలిస్టులు అనేక ఒత్తిడులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. జర్నలిస్టుల్లో అనేక మంది దుర్భర జీవితాలు అనుభవిస్తున్న దృష్ట్యా వారిని ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తీసుకువెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. జర్నలిస్డుల అక్రిడిటేషన్లకు సంబంధించిన జీవో నెంబర్ 252 సవరింపు అంశాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మిక కర్షకులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు.

**సంపదను దోచుకునేవారు దేశభక్తులు**

అటవీ సంపదను, ప్రజల శ్రమను దోచుకునేవారు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు చేసేవారిని అణచివేసేవారు చట్టసభల్లో ఉన్నారని అంతిమంగా నేర ప్రవృత్తి కలిగినవారు, దోపిడీ చేసేవారు, డబ్బులు సంపాదించు కునేవారు దేశభక్తులుగా సమాజంలో స్థానం సంపాదించు కుంటున్నారని ధ్వజమెత్తారు. కాళోజీ చెప్పినట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక లాగా.. ఒక్క కమ్యూనిస్టు లక్షల కోట్ల మెదళ్లకు మేథ అన్నారు. కమ్యూనిస్టుల విధానాలు, సిద్ధాంతాలు, త్యాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

**కమ్యూనిస్టుల ఐక్యతే అభిమతం**

ఎన్నికల్లో పొత్తులు, ఎత్తులు ఎలా ఉన్నా... బూర్జువా పార్టీలతో స్నేహం చేయాల్సి వచ్చినా అవి ఎలక్షన్ల వరకు మాత్రమేనని, కమ్యూనిస్టుల ఐక్యతే తమ అభిమతమని కూనంనేని స్పష్టం చేశారు. మనుషులన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని చెప్పారు. అనేక దేశాల్లో ఎర్రజెండాలు ఏకమై రాజ్యాధికారాన్ని సొంతం చేసుకున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యత ప్రజల కోరిక అన్నారు. దేశానికి, సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. బూర్జువా పార్టీలతో సందర్భోచితంగా కలవడం అనివార్యమని పేర్కొన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఆయా పార్టీలతో కలిసి పనిచేయడం జరుగుతుందని, పొత్తు పెట్టుకున్నా ఆశించిన స్థానాలు దక్కకపోవడంతో నిరాశ తప్పడం లేదన్నారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ ఎన్నికల్లో పోటీ చేసినా నెగ్గుకు రాలేని స్థితి ఉందన్నారు. ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉన్నా అప్రజాస్వామిక పోకడలను ఎప్పటికప్పుడూ ఎత్తిచూపుతూనే ఉన్నామన్నారు. తెలంగాణ వచ్చాక కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు.

**సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు : బాగం హేమంతరావు**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో భారీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. భారీ బహిరంగ సభతో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. సభకు రెండు రాష్ట్రాల కామ్రేడ్స్ తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని, ముగింపు వేడుకలు మాత్రం ఖమ్మంలో జరుపుతున్నామని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలు ప్రజలకు వివరించి ముందుకు సాగనున్నామన్నారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి సౌహార్థ సందేశం ఇస్తారని వెల్లడించారు.

**పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది : దండి సురేశ్**

శతాబ్ది ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్దంగా ఏర్పాటు చేసుకుని ముందుకుసాగుతామని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. ఉద్యమాలకు ఊపిర్లూదిన ఖమ్మంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, నూకల రామచంద్రమూర్తి, స్టేట్, జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ నాయకులు నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, భారతి, ఫయాజ్, భూక్యా గణేశ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, వడ్డె గణేశ్, వడ్డే పృథ్వి, కొత్త యాకేశ్, మహేశ్, సతీష్, రమేశ్, పత్తి శ్రీను, వినయ్, ధనాల రవి, హరీష్, సీవీఆర్ రవి, గోపి, బ్రహ్మం, షకీల్, మురళీరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీబీజీ సంక్రాంతి సంబరాలు

**లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ**

**కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు**



**నల్గొండ (జనంసాక్షి) :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు అదిరి పోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన శ్రీ వి. కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,000 గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.

**కొత్త ఆఫర్ : ఉచిత రిజిస్ట్రేషన్, స్మార్ట్ టీవీ**

వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్‌మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను ప్రకటించింది. కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్దసంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన రైల్వే సంఘ నేతలు



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 17 (జనంసాక్షి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20న రైల్వే విశ్రాంత సంఘ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు, నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను కూడా అందజేశారు. సంఘ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే సంఘ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు నాగేష్, కుమారస్వామి, భాస్కర్, ఉప కార్యదర్శిలు దేవదాస్, బాబూరాజ్, ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంపటి, అన్నారం, తుంగతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం

## ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసిన ఆయా గ్రామాల సర్పంచులు

**తుంగతుర్తి, జనవరి 17,(జనంసాక్షి)**
మండల పరిధిలోని వెంపటి, అన్నారం గ్రామాల ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్ సి) శనివారం ఆయా గ్రామాల సర్పంచుల తప్పట్ల ఎల్లయ్య, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపాక సాయిబాబా అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా పలు అంశాలను చర్చించారు. సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాలకు ఆస్పత్రులు రావడంతో పాటు ప్రజలకు మహర్దశ పట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో అన్నారం, తుంగతుర్తి, వెంపటి,రావులపల్లి, సంగెం ,వెలుగుపల్లి, మరియు గొట్టిపర్తి గ్రామాలకు చెందిన మొత్తం 41 మంది ఆశా వర్కర్లకు ఒక్కొక్కరికి రెండు చొప్పున మొత్తం 82 చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆశ వర్కర్ల సేవలను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు మౌనిక రాథోడ్, విజయ్ కుమార్,మౌనిక, భూమిక, సరిత, బైన రమ్య,అన్నారం ఏఎన్ఎం సిహెచ్ రజిత, నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, ఆశా కార్యకర్తలు సిహెచ్ రమ, బి. పద్మ, లీలమ్మ, మేరమ్మ, వై. రమ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం



**నూతనకల్ జనవరి 17 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ లోని 6వ ఉపకేంద్రం పరిధిలోని ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు, చేపట్టే కార్యక్రమాల గురించి జనఆరోగ్య సమితి కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు ఆయన ఆరోగ్య సిబ్బందికి ఏఎన్ఎం లకు ఆశ వర్కర్ల కు జన ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మౌలిక వసతుల గురించి చర్చించి ఆరోగ్య సేవలు, అభివృద్ధి చేయడానికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అనంతరం ఆశా వర్కర్లకు ప్రభుత్వం అందించిన చీరలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో మరియు, సర్పంచ్ లు మహేశ్వరం మల్లికార్జున్, అంజపెల్లి నరసమ్మ ఎంఓ డాక్టర్ కె ఆశ్రిత, సిహెచ్ఓ ఎల్ చరణ్ నాయక్ ఇతర మండల అధికారులు, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ జనరల్

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
.నేరేడుచర్ల మున్సిపాల్టీ 15 వార్డుల సంబంధించిన రిజర్వేషన్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం అధికారులు వివిధ పార్టీ నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ప్రకటించారు. అందులో ఎస్టి జనరల్ 01, ఎస్సీ జనరల్ 02, ఎస్సీ మహిళా 01, బీసీ జనరల్ 02, బిసి మహిళ 01, ఆన్ రిజర్వ్డ్ జనరల్ 03, ఆన్ రిజర్వ్డ్ మహిళల 05, అలాగే మున్సిపల్ ఛైర్మెన్ ఆన్ రిజర్వ్డ్ జనరల్ గా ప్రకటించారు.వార్డుల వారిగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి 01 వ వార్డు ఎస్టీ జనరల్,2 వ వార్డు జనరల్ మహిళ,03 వ వార్డు జనరల్ , 04 వార్డు జనరల్ మహిళ,05 వ వార్డు ఎస్సీ జనరల్, 06 వ వార్డు జనరల్,07 వార్డు జనరల్ మహిళ, 08 వార్డు జనరల్ మహిళ,09 వార్డు ఎస్సీ జనరల్, 10 వ వార్డు ఎస్సీ మహిళ, 11 వ వార్డు బీసీ మహిళ ,12 వ వార్డు బిసి జనరల్,13 వ వార్డు బిసి జనరల్,14 వ వార్డు జనరల్ మహిళ ,15 వ వార్డు జనరల్ , కేటాయించారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ సర్పంచులకు సన్మానం

**దేవరకొండ, జనవరి 17(జనంసాక్షి)**
దేవరకొండ నియోజకవర్గంలోని దళిత సర్పంచులకు, ఉప సర్పంచులకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఉప్పల్ శిల్పారామంలో ఈనెల 21న మాదిగ వర్గానికి చెందిన సర్పంచులకు సన్మానం చేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న పిలుపుమేరకు తెలంగాణ మాదిగలు ఈ సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు,రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, రాష్ట్ర కన్వీనర్ అరేకంటి యేసయ్య, నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తెం సహదేవుడు, పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు, జిల్లా కార్యదర్శి ఎర్ర గిరి, మండల అధ్యక్షులు మారేపల్లి యాదగిరి,చింతపల్లి మండల అధ్యక్షులు ఏసు, చందంపేట అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్, గుడిపల్లి మండల అధ్యక్షులు ఎర్ర వంశీ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సీతయ్య, ఎం ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుమారేపల్లి గిరి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మృతి విచారకరం

### తుంగతుర్తి సర్పంచ్, మల్లెపాక సాయి బాబా




**తుంగతుర్తి జనవరి 17 (జనంసాక్షి)**
ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి మరణించిన ఉపాధ్యాయుల మృతి సమాజానికి తీరని లోటని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు, ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సక్రమ మార్గంలో పయనించే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులు మృతి విద్యార్థి లోకానికి తీరని లోటని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, బాలికల పాఠశాల హెడ్మాస్టర్ కవిత, తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

### ○బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం ○టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు సందర్భంగా టీఆర్పీ జిల్లా కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసిథ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం సాధించటం కోసమే తీన్మార్ మల్లన్న పార్టీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటీ చేసి ఘన విజయం సాధించారని అన్నారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రశ్నిస్తూ బహుజనులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి అంజయ్య, మీర్ అక్బర్,పట్టణ పార్టీ అధ్యక్షులు కుంభం నాగరాజు,జిల్లా మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజుల గౌడ్,నారాయణదాసు కవిత, ఉపాధ్యక్షురాలు వర్రె కవిత,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 104 ఉద్యోగులకు పది నెలల జీతాలు చెల్లించాలి..

**దేవరకొండ, జనవరి 17(జనం సాక్షి)**



104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న పది నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని 104 నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం ఏ హాది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 104 ఉద్యోగులందరూ కూడా బకాయి వేతనాల కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చిన నేటి వరకు 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదన్నారు. దీనివల్ల 104 ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించి ఉద్యోగ భద్రత క ల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 104 సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే పది నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరారు.

# ఆధునిక పద్ధతులను ఉపయోగించి రైతులు అధిక దిగుబడులు సాధించాలి

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత

**పెన్ పహాడ్,జనవరి 17 (జనంసాక్షి) :** ఆధునిక పద్ధతులను అవలంబించి రైతులు అధిక శాతం పంట దిగబడులు తీసుకురావాలని సూర్యాపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత అన్నారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలోని రైతు శిక్షణా కేంద్రంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రైతులు తమకు ఎదురయ్యే న్యాయవివాదాలను శాంతి యుతంగా సామరస్యంగా పరిష్కరించు కునేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తోడ్పాటు అందిస్తుందని, వివాదాలు పరిష్కరించేందుకు ఉచితంగా తగిన సూచనలు సలహాలు అందేలా చూసి వివాదాలు పరిష్కరించేందుకు తోడ్పాటు నిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం అవలంబిస్తున్న పలు పథకాలను రైతులకు వివరించి చెప్పారు. సూర్యాపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుంటూరు మధు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కోర్ట్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, డిఫెన్స్ కౌన్సిల్స్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్, కొండగడపల ప్రియదర్శిని, న్యాయవాది కోకా రంజిత్ కుమార్, మండల తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్, ఎస్సై కస్తాల గోపికృష్ణ, ఏపీఎం దాసరి అంజయ్య, యం ఆర్ ఐ మర్కాల రంజిత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వగ్గు రవి, ఏఈఓ వికాస్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పారా లీగల్ వాలంటీర్లు వగ్గు సోమన్న,వగ్గు ప్రవీణ్, వర్కాల అంజయ్య, మీసాల నాగయ్య, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది భాషా నాయక్ , డప్పు వర్షిత్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలు



**పెన్ పహాడ్, జనవరి 17 (జనం సాక్షి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆదేశాల మేరకు శనివారం పెన్ పహాడ్ మండల కేంద్రములో టిఆర్పి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాల స్వాతంత్ర పోరాటంలో బహుజన కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకుల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా తీన్మార్ మల్లన్న నాయకత్వం బహుజన రాజ్య స్థాపన ధ్యేయంగా టిఆర్పీని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ తరుణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఐక్యమై 2028లో తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి కావాలని భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఆకాంక్షించారు. టిఆర్పీ జిల్లా నాయకులు యగ్గడి మురళి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరహరి,మామిడి శోభన్, యల్లావుల కోటేష్, మధు వర్మ, యగ్గడీ రంగయ్య, వరికల్లు సైదులు, జాల నాగరాజు, కొమ్ము నాగరాజు, అమృతం, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం స్నేహభావం పెంపొందుతుంది

## ○మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య





**సూర్యాపేట (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి, స్నేహభావం పెంపొందడానికి దోహదపడుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో మోరిగాల బిక్షం గౌడ్, సత్తెమ్మల జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరిగాల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ నెంబర్ తెలిపే బోర్డులను ప్రారంభించారు. అనంతరం మోరిగాల బిక్షం గౌడ్, సత్తెమ్మల జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మోరిగాల ఉపేందర్ గౌడ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బోర్డుల ఏర్పాటు, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించటం అభినందనీయం అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు సాధనకై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ,శ్రీ దండు మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండీ ఫసియోద్దీన్ ముక్రం, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్, మాజీ కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్,19వ వార్డు పార్టీ అధ్యక్షుడు గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, తన్వీర్ హుస్సేన్, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, గడ్డం వెంకన్న, మద్దెబోయిన శ్రీనివాస్, చిరువెళ్ల శబరి,పంతంగి దశరథ, కొత్తపల్లి వెంకన్న, నబీ ఖాన్, జావేద్, వినయ్, వార్డు నాయకులు వెంకన్న,పృథ్వీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అదివాసీల మధ్య మధ్య చిచ్చు పెడుతుండ్రు

## అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**కారేపల్లి, జనవరి 17 (జనంసాక్షి) :** రాజకీయ ప్రాభల్యం కోసం ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆదివాసి పోరాట హక్కుల సమితి(తుడుందెబ్బ) జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు కల్తి రాంప్రసాద్, జిల్లా నాయకులు పూనెం శివరామ్ లు ఆరోపించారు. శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి సర్పంచ్‌గా పోటిచేసి ఓటమి పొందిన పూనెం హిమబిందు లు పోలీసులను ఆశ్రయించారు. వారికి మద్దతుగా పోలంపల్లి నాగయ్యగుంపుకు చెందిన గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఈసందర్బంగా కొమరం భీమ్ సెంటర్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ పోలంపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ గెలిచిన హేమలత ఆమె భర్త తో పాటు మరి కొంత మంది ఆదివాసీ గిరిజనులను పోలీసు కేసులతో భయభ్రంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక గిరిజనులను పావుగా వాడుకుంటూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని దీనిని సహించేది లేదన్నారు. పోలీసులు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహిరించి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ పెండెకట్ల యాకయ్య దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షులు తాటి రామారావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరి వట్టం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఈసాల రాంబాబు, ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కొర్స సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్‌తండా అభివృద్ధి ఐక్యం కృషి చేద్దాం

## సర్పంచ్ హీరాలాల్

పలు సమస్యలకు తీర్మానాలు..



**కారేపల్లి, జనవరి 17 (జనంసాక్షి) :** భాగ్యనగర్ తండా పంచాయతీ అభివృద్ధి పార్టీలకు అతీతంగా ఐక్యం కృషి చేద్దామని సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. భాగ్యనగర్ తండా గ్రామసభ శనివారం సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోవీధి దీపాలు ఏర్పాటు, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగింపు వంటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో రహదారులన్ని సీసీ రోడ్లుగా మార్చి రహదారి ఇబ్బందులను తొలగించనున్నట్లు తెలిపారు. ఈసంధర్బంగా గ్రామస్తులు స్థానిక ఉద్యోగులు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ జీపీవో బి.సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణం

**సూర్యాపేట (జనంసాక్షి):** మాస శివరాత్రిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత దేవాలయంలో శనివారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రాలను అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రతి నెల మాస శివరాత్రి రోజున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు బేలిదే అశోక్, సహాయ కార్యదర్శులు దేవరశెట్టి సోమయ్య, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, మోదుగు లక్ష్మారెడ్డి, కర్నాటి సూర్య కళ, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ, ప్రొద్దుటూరు విజయలక్ష్మి, మంత్రాల పద్మ, అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.